జమీన్ రైతు

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి 59 సంచిక 17
29-4-1988
శుక్రవారం
12 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు
మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

పార్టీభారం పెద్దల్లుడిపై పెట్టారా?

(హైదరాబాదు వృత్తాంతం)

తెలుగుదేశం పార్టీలోనూ, ప్రభుత్వం లోనూ ఇకనుంచి శ్రీ చంద్రబాబునాయుడు అధ్యాయం సమాప్తమై డాక్టర్ వెంకటేశ్వరరావు అధ్యాయం ప్రారంభం కానున్నది. చంద్రబాబుకు మహాఘనంగా బంగారంగ మైళోగంగా కర్షక పరిషత్ అధ్యక్ష పదవిని అప్పగించటం ఇందుకు నాంది అని చెప్ప వచ్చు. ఇంతకు ముందెన్నడూ లేనివిధంగా అన్నివైపులనుంచి సంక్షోభాన్ని ఎదుర్కొం టున్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు చిన్నల్లుడి స్థానంలో పెద్దల్లుడిని పార్టీ వ్యవహారాలలో అందెవేసిన చేయిగా తీర్చిదిద్ది తనవారసుడిగా రూపొందించాలని భావిస్తున్నట్లు తెలుగుదేశం వర్గాల వారు అంటున్నారు.

ప్రోఇంరాజు సత్యనారాయణ కేసులు, బస్‌కంటాక్టు కేసులు, పార్టీపరంగా ప్రభుత్వపరంగా అనేక ఒత్తిడులను ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి, తనపదవికి ఎప్పుడు ముప్పు వాటిల్లుతుందోనని భీతిల్లుతున్న దృష్ట్యా డాక్టర్ వెంకటేశ్వరరావును తన స్థానంలో స్టాండ్-బై-నాయకుడుగాసిద్ధంగా ఉంచాలని భావిస్తున్నారని తెలిసింది. ఒక ప్పుడు తన వారసుడిగా ముఖ్యమంత్రి తన కుమారుడు బాలకృష్ణను ప్రకటించిన సంగతి తెలిసిందే. అది సాధ్యంకాక పోతే శ్రీ చంద్రబాబునాయుడును కూడా వారసత్వానికి ప్రోత్సాహించవచ్చునని అంచనా వేశారు. అయితేఇప్పుడు ఆపరిస్థితి పార్టీలోనూ, పార్టీ బయటాలేనేలేదు. అవినీతి ఆరోపణలతోనూ, ప్రభుత్వాన్ని అర్థికంగా దివాళాతీయించడంవల్లనూ, జనంలో ప్రతిష్ఠను పోగొట్టుకోవడంతో పాటు పార్టీపై పట్టును కూడా ముఖ్యమంత్రి కోల్పోతున్నారు. అందువల్ల అటు జనదృష్టిని, ఇటు శాసనసభ్యులదృష్టిని ఆకట్టుకోదానికి డాక్టర్ వెంకటేశ్వరరావును వాడుకోవాలనేది ఆయన వ్యూహమని వినికిడి. ఇందుకోసం ఓంప్రథమంగా డాక్టర్ వెంకటేశ్వరరావుకు బద్ధ విరోధియైన శ్రీ చంద్రబాబు నాయుడుకు పార్టీ వ్యవహారాలపై పట్టు లేకుండా ముఖ్య



మంత్రి చేయగలిగారు. ఇప్పుడు కర్షక పరిషత్ అధ్యక్ష పదవినికూడా అప్పగించటం ద్వారా శ్రీ వెంకటేశ్వరరావు మార్గాన్ని ఆయన మరింత సుగమం చేశారని చెబుతున్నారు. ఇందువల్ల పరిషత్ వ్యవహారాలలో తలమునకలై పార్టీకి, ప్రభుత్వానికి సాధ్యమైనంత దగ్గరగా వుండే అవకాశం బాబుకు లేకుండా పోతుందని భావిస్తున్నారు.

శ్రీ చంద్రబాబును పార్టీకి దూరం చేయడంతోపాటు డాక్టర్ వెంకటేశ్వరరావుకు అత్యంత సన్నిహితులైన శ్రీ దుగ్గరావుకు పార్టీ అడ్‌హాక్ కమిటీలో సభ్యత్వం కల్పించడం తెలుగుదేశం పార్టీలో ఒక ముఖ్యమైన పరిణామమని పార్టీ పండితులు అభిప్రాయపడుతున్నారు. వెంకటేశ్వరరావుకోసం చంద్రబాబును ఎందుకు తప్పించాలని ప్రశ్న వేస్తే ఆయన పోటీలో వుంటగా వెంకటేశ్వరరావు ఎదగలేరనే జవాబు చెప్పుకోవచ్చు. స్వతహాగా సౌమ్యులైన డాక్టర్ రాజకీయంగా ట్రిక్కులు, వ్యూహాలు చేపట్టడంలో చంద్రబాబు లాగా అందెవేసిన చేయికాదు. ఆయనకు మంత్రి పదవి ఇచ్చి సంవత్సరమైనా పదవీరీత్యా తప్ప పార్టీలో పెద్ద గుర్తింపుకాని, పేరు కాని తెచ్చుకోలేదు. ఆయనకు సహజంగా చొరవలేకపోవడంకూడా ఇందుకు ఒక కారణమని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

శ్రీ చంద్రబాబును పార్టీకి దూరంగా ఉంచి డాక్టర్ వెంకటేశ్వరరావును ప్రోత్సహించడం వల్ల సంతోషిస్తున్నది శ్రీ వెంకటేశ్వరరావు అనుచరులేకాదు, మెజారిటీ శాసనసభ్యులు, ఎం. పి. లతో పాటు పార్టీలో పలువురు ఇతర నాయకులుకూడా హర్షాన్ని ప్రకటిస్తున్నారు, ఎందుకంటే పార్టీ క్రమశిక్షణ కట్టుదిట్టాల పేరుతో బాబు తీసుకున్న చర్యలు పార్టీలో అసమ్మతి పెరగడానికి దారితీశాయని అంటున్నారు. చివరకు పరిస్థితి ఎంతవరకు వెళ్ళిందంటే రానున్న శాసనసభ ఎన్నికలలో టిక్కెట్టు ఇప్పించి పోటీ చేయించేందుకు ప్రతి నియోజకవర్గంలోనూ తనదైన కార్యకర్తల వర్గాన్ని బాబు ఏర్పరచుకున్నారని ఒక తెలుగుదేశం పార్లమెంటు సభ్యుడు చెప్పారు. పార్టీ లేక ప్రభుత్వ పదవులకు ఎవరినైన ఎంపిక చేయాలంటే ముఖ్యమంత్రి, మూడు మార్గాలలో నివేదికలు తెప్పించుకుంటారని, అవి పార్టీపరిశీలకులు, గండిపేట కంప్యూటర్, ఇంటలిజెన్స్ ఇచ్చే నివేదికలుకాగా ఈ మూడింటిని ముందుగానే ప్రభావితంచేసి తన అనుకూలురైన వారి పేర్లమాత్రమే ముఖ్యమంత్రికి సిఫార్సు చేసేలా చంద్రబాబు చూస్తారని ఆయన తెలిపారు. ఇందువల్ల శాసన సభ్యులు, ఎం. పి. లు మంత్రులలో అసంతృప్తి పెరిగిపోయి పార్టీని అతలాకుతలం చేస్తున్నదని ఆయన వాపోయారు.

ముద్రగడ మార్గంలో అశోకగజపతిరాజు?

శ్రీ ముద్రగడ పద్మనాభం పెట్టిన ఒరవడిలో ఎక్సైజ్ మంత్రి శ్రీ అశోక్ గజపతిరాజుకూడా అప్పుడో ఇప్పుడో రాజీనామా చేయనున్నారని రాష్ట్ర రాజధానిలో బలంగా వదంతులు వినపడుతున్నాయి. అస్మదీయుడు, రాష్ట్ర ప్రదాళికా సంఘం అధ్యక్షుడు శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి, సినీనటుడు బాలకృష్ణమామ శ్రీ దేవరపల్లి సూర్యం వేధింపులు భరించలేక శ్రీ పద్మనాభం రాజీనామాచేశారు. ఇప్పుడు మరొక మంత్రి అశోక్ గజపతిరాజుకు కూడా మరొక అస్మదీయుడు శ్రీ గద్దె బాబూరావు బాధ పట్టుకుందని తెలుస్తున్నది.

విశాఖ, విజయనగరం జిల్లాలలో ప్రముఖ బస్సుల యజమానిగా వుంటున్న శ్రీ గద్దె బాబూరావు ముఖ్యమంత్రికి, చంద్రబాబునాయుడుకు సన్నిహితుడుగా మెలగుతూ విజయనగరం జిల్లాలో శ్రీ గజపతి రాజుకు పోటీగా పెత్తనం చలాయిస్తున్నట్లు చెబుతున్నారు. అంతటితో సరిపెట్టుకోకుండా ఆ జిల్లాకు చెందిన మాజీ రాజకుటుంబానికి చెందిన శ్రీ అశోక్ గజపతి రాజుపై ముఖ్యమంత్రికి పితూరీలు చెబుతున్నట్లు తెలుస్తున్నది. మాజీ రెవిన్యూమంత్రి శ్రీ శ్రీనివాసులు రెడ్డి అమదర్గ చేసిన జిల్లాపర్యటనను దెబ్బతీయ

హైదరాబాదు వృత్తాంతం

డానికి మంత్రి ఎటువంటి ప్రయత్నాలు చేయలేదని ఫలితంగా ఆయన సభలు బాగా జరిగాయని బాబూరావు ముఖ్యమంత్రికి ఫిర్యాదుచేయగా, ఆయన శ్రీ అశోక్‌పై మండిపడినట్లు తెలిసింది. ఇదొక్కటేగాక

—కొరవ 12 వ పేజీలో

జనార్ధనరెడ్డికి టికెట్ వచ్చినా పనిచేస్తాడట కోట శీనయ్య!

ఎన్నికలముందో ఆంధ్రదేశ ... అనుకుంటున్నాడి. ఇప్పుడు అయన నెల్లూరులోనే వున్నాడని. ఆయన కాంగ్రెస్‌లో చేరడం ఖాయమని నల్లపరెడ్డి శ్రీనివాసులు స్వాగతం ప్రకటించారు. దాదాపు 8 నెలలుగా ...లలో వున్న ఆయన రాజకీయ వాతావరణం ఇప్పుడు ఒంగరు పడినట్లు కాపించవచ్చు.

24 తేది ఉదయం నెల్లూరులో పత్రికా విలేఖరుల సమావేశం పెట్టి ప్రకటించారాయన. ఏ వ్యక్తితో విర్ధయమైపోయినా, నెల్లూరులోనే ఈ శుభవార్త విన్పించాలనే ఉద్దేశ్యంతో ఇంత కాలం బిగపట్టుకుని వున్నాననికూడా చెప్పారాయన. దానికి ముందు రాజీవ్‌గాంధీని పార్లమెంట్ హౌస్‌లో కలిశానని: దేశంకోసం, రాష్ట్రంకోసం ఏది చెప్పినా చేయడానికి, ఎన్ని త్యాగం చేసుకున్నా చేయడానికి సిద్ధంగా వున్నట్లు ఆయనకు విధేయతకోసంనని. కాంగ్రెస్‌లోచేరమని ఆహ్వానిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామాచేసి, ముందుగా చేసిందా వదిలా వని స్పష్టంచేసినట్లు చెప్పారు శ్రీనివాసులు రెడ్డి. ఈ విషయమై ఆయనకు, పత్రికా విలేఖరులకు మధ్య జరిగిన ప్రశ్నోత్తరాల కార్యక్రమం నడిచింది.

పాత్రికేయులతో శ్రీనివాసులురెడ్డి

శ్రీ. రె.: దేశంకోసం, రాష్ట్రంకోసం ఏ త్యాగానికైనా సిద్ధమేనని రాజీవ్ గాంధీకి మరీమరీ చెప్పాను.

ప. వి.: ఏ త్యాగమైనా అంటే, కోట రాజకీయాలు, కుటుంబ ప్రతిష్ట కూడానా?

శ్రీ. రె.: అవును. ఎన్టీ రామారావును గద్దెదింపడమే కాక, మళ్ళీ ఎన్నికల్లో గెలవకుండా చేసేంతవరకు నా ఉద్యమం ఆగదు. ఏ త్యాగానికైనా నేను సిద్ధమే!

ప. వి.: అట్లయితే, మొన్నటి పంచాయితీ ఎన్నికల్లో మీ అనుచరులంతా ఎందుకు పట్టుబట్టి కాంగ్రెస్‌ను ఓడించి, తెలుగుదేశాన్ని గెల్పించారు?

శ్రీ. రె.: అసంభవం. మొన్నటి ఎన్నికల్లో నేను ఏ జోక్యమూ పెట్టుకోలేదు. ఎన్నికల కోసం నా జిల్లాపర్యటన రద్దుచేసుకున్నాను. శీనయ్యసేన ఎక్కడా అభ్యర్థులను పెట్టలేదు.

ప.వి. కొడవలూరు, విడవలూరులలో గెల్చినవారు మీవారుకారా?

శ్రీ.రె: నాకోసం ఎందరితోనైనా ఢీకొనే

—తరువాయి 8 వ పేజీలో

పినాకిని తీరం

ఆహ్వానమా? అభయమా?

కాలం ఎల్లప్పుడు ఒకవిధంగానే వుండదు; రాజకీయాలలో ఒకేరకమైన ఎత్తుగడలు ఎప్పుడూ ఒకేవిధమైన సత్ఫలితాలనివ్వవు. శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డికి సంబంధించి రెండూ నిజమయ్యేట్లే వున్నాయి. అవకాశవాదం, పార్టీ ఫిరాయింపు అతని జాతకాన్నే మార్చివేశాయి; మూడు నాలుగేళ్ళపాటు జిల్లాలో అతని మాట సుగ్రీవాజ్ఞగా చెలామణీ అయింది. అదేఫిరాయింపు ఎత్తుగడను ఇప్పుడూ ప్రయోగిస్తున్నాడుకాని, అది మునుపటి ఫలితాన్నిచ్చేట్లులేదు.

24 తేది కోట సభ ఆ విషయం నిర్ద్వంద్వంగా రుజువు చేసింది. దానికి హాజరైన స్వంత మండలాధ్యక్షులు నలుగురే; వారూ కోవూరు తాలూకావారు! స్వంత పార్లమెంటువారు కన్నెత్తికూడా చూడలేదంటే శ్రీనివాసులురెడ్డి పునాది దెబ్బతినిపోయినట్లేగదా లెక్క? కొత్త చుట్టాలుగా పొదలకూరు, దేజర్ల మండలాధ్యక్షులు అంకయ్యగౌడు, లక్ష్మయ్యనాయుడుగారలు హాజరయ్యారట; ఇవి ఎప్పుడూ తొర్లుడు పుల్లలాయలనుకోండి! అసలు శ్రీనివాసులురెడ్డి ఏ గాలికి ఆ చాప ఎత్తడానికి, ఏ కోటవద్ద ఆపాటపాడడానికిజాగ అలవాటైపోయాడు. అప్పుడుతెలుగుదేశం నుండి వైకొలగేటప్పుడు అక్కడ హైదరాబాదులో చంద్రబాబునాయుడు తనగొంతు కోశాడన్నాడు; ఇప్పుడు ఇక్కడ కోటలో తన అన్న చంద్రశేఖరరెడ్డి తనను రాజకీయంగా హత్యచేశాడని అవహేళ్యంగా మాట్లాడుతున్నాడు. అబద్ధాలను, అవాయిత్యాలను అన్నదమ్ముళ్ళలో ఒకరికొకరు తీసిపోరనుకోండి; వున్నతస్థానానికి వచ్చిన తర్వాతకూడా శ్రీనివాసులురెడ్డి అంత దిగజారాల్సిన అవసరంలేదు.

ఎత్తుగడకూడా ఈసారి విజయవంతమయ్యేట్లులేదు. తెలుగుదేశంలో చేరి వందలమంది జనంతో నడిచి హిమాయత్‌నగర్‌లోని పార్టీ ఆఫీసుకుపోతే రామారావుగారు రారమ్మని దూరా అంటూ రెండు చేతులూ చాచాడు. ఈసారి కాంగ్రెస్‌లో చేరేటప్పుడు రాజీవ్‌గాంధీకూడా ఆ విధంగానే ఘనమైన స్వాగతం ఇవ్వాలని శీనయ్య ఆశిస్తున్నట్లుంది; లేక అభిలషిస్తున్నట్లుంది. లేకుంటే నెల్లూరు పాత్రికేయులతో ఆయనన్న మాటలకు అర్థం ఏమిటి? రాజీవ్‌గాంధీ ఆదేశిస్తే (ఆహ్వానిస్తే అనే మాట అనడానికి ధైర్యంలేక ఆమాట అని వుంటాడు) కాంగ్రెస్‌లో చేరడానికి దరఖాస్తు పంపుకుంటాడట.

ఆనం సంజీవరెడ్డి ఒక్కమాట అడిగినా మంచిమాట అడిగాడు. కాంగ్రెస్‌లో చేరడానికి పేరంటం ఎందుకు అని ఆయన ప్రశ్న. సంజీవరెడ్డి వెలిబుచ్చినట్లు ఆనేదో గొప్ప నాయకుణ్ణని, తన అంతస్తు రాజీవ్ గాంధీ పిలుపుతో చేరదగినదని శ్రీనివాసులు రెడ్డి ఒక అహంభావపూరితమైన భ్రాంతి జగత్తులో వున్నట్లున్నాడు. తెలుగుదేశంలో చేరేటప్పుడు కాంగ్రెస్‌ను, కాంగ్రెస్ నాయకత్వాన్ని దుమ్మెత్తిపోశాడు; ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరాలనుకున్నాడు కాబట్టి రామారావును తిడుతున్నాడు. మనిషీ పాతవాడు, మాటలూ పాతవి, ఎత్తుగడలూ పాతవి; కొత్తదనమేలేదు. ఇక స్వారస్యం ఏమి వుంటుంది?

చిత్తశుద్ధితో కాంగ్రెస్‌లో చేరదలచుకుంటే గొట్టుబిస్సుడుకాకుండా శాసన సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి, కాంగ్రెస్ సభ్యత్వాన్ని స్వీకరించవచ్చు. కాని ఆయన ఉద్దేశ్యం అదికాదు. తన చేరికను సాదాసీదా వ్యవహారంగా కాకుండా ఒక బ్రహ్మాండమైన ప్రదర్శనంగా చేయాలనేది ఆయన సంకల్పం. ఆయన రాజీవ్ గాంధీనుండి ఆశిస్తున్నది ఆహ్వానం కాదు; కొన్ని అభయాలు! రామారావును గద్దెదింపడం వరకు శ్రీనివాసులురెడ్డి ప్రయోజనంకాని, కాంగ్రెస్‌లో చేరడానికి ఇంతకంటే గొప్పవాళ్ళు లేరనా? శ్రీనివాసులు రెడ్డి పొరపాటు పడుతున్నాడు; ఇటువంటి పొరపాట్లు భంగపాట్లకు దారితీస్తాయి!

శ్రీనివాసులురెడ్డి కాంగ్రెస్‌లో చేరితే జిల్లాలోని కాంగ్రెస్‌వర్గాల పునర్వ్యవస్థీకరణ జరుగుతుందని గతవారమే వూహించాము. చేరకముందే ఆ సూచనలు కనిపించాయి. అంకయ్య, లక్ష్మయ్యల హాజరతో! మీకు రెండవ శ్రేణివారనుకోండి; మొదటి శ్రేణివారెవరైనా చేరబోతున్నారా? ఖచ్చితంగావుంటారు; పదిరోజులు ఆగండి, నేనే చెప్తాను!

గౌరవభావంతో...

ఇది విమర్శకాదు, ఆక్షేపణ కాదు, కేవలం గౌరవభావంతో మనసులోనిమాట మొగమోటంలేకుండా చెప్పడమే, అందువల్ల సద్భావంతో స్వీకరించమని మనవి.

ఆచార్య పి. సి. రెడ్డి నాకు గురుతుల్యుడు. కాలేజి విద్యార్థిగా వున్నప్పుడు మా రాజకీయాలకు, కార్యకలాపాలకు ఎంతో ప్రోత్సాహం ఇచ్చేవాడు. ఇన్నేళ్ళు గడిచినా అనాడు ఏర్పడిన గౌరవభావం హృదయకుహరంలో నిల్చిపోయింది. అందువల్లనే అయన కార్యకలాపాలు ఎంత సరిపడకపోయినా విమర్శించాలంటే కలం ఆయనపైకి పోదు. కాని అయన కార్యకలాపాలు అయన అంతస్తు, అయన వ్యక్తిత్వాన్ని కూడా కించపరచేవిగా వున్నప్పుడు ఎత్తి చూపకుండావుండలేకపోతున్నాను.

అయన న్యాయవాద వృత్తినుండి రిటైర్ అయిపోయ్యాడు కాబట్టి, అర్థికంగా

—తరువాయి 8 వ పేజీలో

జమీన్‌రైతు

ఆవడీ-మరైమలై నగర్

ఆవడి కాంగ్రెస్ నుండి మొన్న ముగిసిన మద్రాసు సమీపం మరైమలై నగర్ ఎ. ఐ. సి. సి. మధ్య ముప్పయేండ్ల కాలం గడచిపోయింది. అది కాంగ్రెస్ వార్షిక మహాసభ; ఇది మామూలుగా జరిగే అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశం. స్వాతంత్ర్యానం తరం ఆవడిలో కాంగ్రెస్ విధానం ఒక ముఖ్యమైన మలుపుతిరిగింది; కాంగ్రెస్ గమ్యం సోషలిస్టు తరహా సమాజం అనే చరిత్రాత్మకమైన, సంచలనాత్మకమైన తీర్మానంజరిగి, రాజకీయవాదులలో, ప్రజలలో వుత్సాహాన్ని విశ్వాసాన్ని రేకెత్తించింది. మొన్నటి ఎ. ఐ. సి. సి. కొత్త సందేశాన్నేమీ ఇవ్వలేకపోయింది. కొత్తమార్గాన్ని నిర్దేశించలేకపోయింది.

ఆవడి కాంగ్రెస్ సోషలిస్టు తరహా సమాజ నిర్మాణం తన లక్ష్యమని ప్రకటిస్తే, ఆ తర్వాత మరొక కాంగ్రెస్ సోషలిజమే తన ధ్యేయమని వుద్ఘాటించింది. మొన్న మరైమలై నగర్ (కామరాజ్ నగర్) ఎ. ఐ. సి. సి. కూడా దాన్ని పునరుద్ఘాటించింది. కాగితం మీద కాంగ్రెస్ సోషలిజాన్ని తనలక్ష్యంగా స్వీకరించి వుండవచ్చు; కాని దాన్ని ఆచరణలో పెట్టగలిగిందా? మనసమాజాన్ని స్థాపించగలిగిందా? ఆర్థిక సాంఘిక వ్యత్యాసాలను తుడిచిపెట్టగలిగిందా? లేదు లేదు అనేదే దీనికి సూటియైన సమాధానం. కాని దేశం ముందుకుపోలేదని, ప్రజల స్థితిగతులు మారలేదని, అభివృద్ధి జరగలేదని చెప్పడం వాస్తవ విరుద్ధంగా వుంటుంది. అసమానతలు తగ్గలేదు సరికదా పూర్వంకంటే పెరిగిపొయ్యాయి; ధనప్రభావం మితిమీరిపోయింది; అన్ని 'ఇజాల'ను డబ్బు కొనివేసే దౌర్భాగ్యస్థితిఏర్పడింది; అసలు రాజకీయాలస్థానంలో అవకాశవాదం రాజ్యంచేస్తున్నది. కులమత మూర్ఖత్వం అట్లనే వుంది; ప్రాంతీయతత్వం ప్రమాదకరమైపోయింది, వీటన్నిటికి కాంగ్రెస్‌దే బాధ్యత అని చెప్పలేము. కాంగ్రెస్ విఫలత, పరిస్థితుల ప్రభావం, రాజకీయ వాదులలో స్వార్థప్రకోపం... నేటి అయోమయ స్థితికి కొన్ని కారణాలు. ఏది ఎట్లయినా దేశంలో ప్రజాస్వామ్యానికి గట్టిపునాదులు నిర్మించి, ఇక దానికి ప్రమాదంలేదనే ధీమాను కల్పించగలిగింది కాంగ్రెస్. అది కాంగ్రెస్ బద్ధవిరోధికూడా అంగీకరించే సత్యం.

ఆవడి కాంగ్రెస్‌కు- మొన్నటి ఎ. ఐ. సి. సి. కి ఎంతో తేడావుంది. అనాటి కాంగ్రెస్‌కు, ఈనాటి కాంగ్రెస్‌కు; అనాటి దేశ పరిస్థితులకు, ఈనాటి దేశపరిస్థితులకు పోలికలేదు. పండిత నెహ్రూ వంటి అగ్రనాయకత్వం ఈనాడులేదు; అనాటి కాంగ్రెస్ వాదులు ఈనాడులేరు; కాంగ్రెస్‌లోని అనాటి ఐక్యత ఈనాడులేదు; దేశం నేడు ఎదుర్కొంటున్నన్ని జటిలసమస్యలు అనాడులేవు. దాదాపు కొత్తతరం కాంగ్రెస్ వారితో, సరికొత్త వాతావరణంలో, పరిస్థితుల్లో జరిగిన నేటి ఎ. ఐ. సి. సి. ని అనాటి ఆవడితో పోల్చి పెదవి విరవడం సమంజసంగా వుండదు.

కాంగ్రెస్‌లో వుత్సాహం తగ్గడానికి కారణం- కొత్తవారికి అందులో చోటులేకుండా పోవడమే; సామాన్య కాంగ్రెస్ వాదుల అభిప్రాయాలు, అభిమతాలకు స్థానం లేకుండాపోయింది; నామినేటెడ్ సంఘాలుతప్ప ఎన్నికైన సంఘాలకు ఆస్కారమే లేకుండాపోయింది; దేశంలో ప్రజాస్వామ్యాన్ని సుస్థిరంచేసిన కాంగ్రెస్, పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యాన్ని హతంగావించింది; వ్యక్తులచుట్టూ పార్టీ పరిభ్రమిస్తున్నది, ముఖస్తుతి మనుషులకు ప్రాధాన్యత లభిస్తున్నది... ఈ అన్నికారణాలవల్ల పార్టీపట్ల భక్తివిశ్వాసాలు కలిగిన కాంగ్రెస్ యువకులను ఆకర్షించలేక, కొత్తరక్తాన్ని పొందలేక, ముసలిరక్తంతో ముడుచుకొనిపోతున్నది. యువకుడైన రాజీవ్‌గాంధీ అయినా పార్టీలో ప్రజాస్వామ్యాన్ని ప్రవేశపెట్టి పార్టీకి యువకులతో కొత్తరూపమిచ్చి పటిష్ఠం చేస్తారనుకుంటే, అయనా ఆ పాతగాడిలోనే పయనిస్తున్నారు. మద్రాసు ఎ. ఐ. సి. సి. లో కొత్తదనం కానరాలేదంటే, ఈ ఎ. ఐ. సి. సి. సభ్యులు అబ్బాసలి కాలంనాటివారు కావడమే ఒక కారణం.

కాంగ్రెస్‌లో ఎన్నిలోపాలైనా వుండవచ్చు; ఎన్ని అవగుణాలైనా వుండవచ్చు; ఈనాడు దేశంలో జాతీయపార్టీ అని చెప్పతగింది, దేశమంతటికి ప్రాతినిధ్యం వహించగలిగింది కాంగ్రెస్ ఒక్కటే. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం మరొకటిలేదు. కాంగ్రెస్ దెబ్బతింటే ప్రజాస్వామ్యమేదెబ్బతినిపోతుంది. ప్రతిపక్షాల నిర్బాధ్యతాకార్యకలాపాలవల్ల నష్టపోబోయేది దేశం, ప్రజలు. ఆప్రమాదాన్నుండి దేశాన్ని రక్షించవలసింది ప్రజలు. దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడవలసింది ప్రజలు. మరైమలై ఎ. ఐ. సి. సి. ఇచ్చిన సందేశం అదే! అంతవరకు అది విజయవంతమైనదనే చెప్పాలి!

జమీన్‌రైతు

29-4-1988

నెల్లూరు దక్షిణ బోర్డు అధ్యక్షుని ఎన్నిక

తేది 26 బంగర్లు కోదండరామిరెడ్డి గారు పోటీ లేకనే ఎన్నుకొనబడిరి. వీరి హయాంలో బోర్డు పరిపాలన పార్టీ విభేదం లేక అన్యోన్యంగా చల్లగా జరుగగలదు. యువకుడు కాబట్టి ఎక్కడ యే లోపాలు లేక సమర్థించుకోవాల్సి వుంటుంది.

50 ఏళ్ల క్రితం ఈ వారం

నెల్లూరు మున్సిపల్ ఎలక్షన్ గొడవ

ఇప్పటికి అడుగడు కాంగ్రెస్ అభ్యర్థులు ఆనం చెంచుసుబ్బారెడ్డి (యక్స్ చేర్మను), కొల్లా సత్యనారాయణమ్మశెట్టి, పడుగూరు సుబ్రహ్మణ్యంశెట్టి, దాసరి సుబ్రహ్మణ్యం, సూరు వెంగల్రాయ శెట్టి, తూము బూరు శివరామయ్యగారలును, కాంగ్రెసేతరులు ఇద్దరు డాక్టర్ అబ్దుల్‌సలాం, మహబూబ్‌ఖాన్ సాహెబ్ గారలును పోటీ లేకనే ఎన్నుకొనబడిరి. పోటీ లేకుండా ఎన్నుకోబడ్డ వైశ్యులు ముగ్గురే కాకుండా యింకా నాలుగు వార్డులలో వైశ్యులు పోటీ చేస్తున్నారు. బహుధాన్య సంవత్సరంలో నెల్లూరు మునిసిపాలిటీలో వైశ్యుల జాతకఫలం బాగుందనే చెప్పాలి.

వి.ఆర్.కాలేజికమిటీ ఎన్నికలు

బ్రాహ్మణేతర స్థానాలకు పోటీలేకనే ఆనం చెంచుసుబ్బారెడ్డి, రేబాల దశరథరామిరెడ్డిగారలు ఎన్నుకొనబడి యుండిరి. 22 తేది జరిగిన ఎన్నికలలో వేగూరు వెంకటసుబ్బారావు, ముంగమూరు నరసింహారావుగారలు ఎన్నుకొనబడిరి. బహుధాన్య సంవత్సరంలో కాలేజి కమిటీలో కొంత అల్లకల్లోలం జరుగగలదని సూచనలు కన్పిస్తున్నాయి.

మనజిల్లాలోనూ వడ్డీ మాఫీ చేయాలి!

నెల్లూరుజిల్లా గత పర్నాలుగేళ్లుగా అతివృష్టి, అనావృష్టి, తుఫాన్ల వంటి ప్రకృతి వైపరీత్యాలకు గురౌతూవుంది. నెల్లూరుజిల్లా అంటే ఒకప్పుడు సంపన్న రైతులకు, నాగరికతకు, నాణ్యమైన బియ్యానికి ప్రసిద్ధిగా వుండేది. ఇప్పుడు పరిస్థితి చూస్తుంటే రైతాంగం చితికిపోయి లేవలేని స్థితిలో పడిపోయింది. బ్యాంకుల్లో అప్పులు తీసుకున్న రైతులలో ముప్పాతిక భాగం, వాటిని తిరిగి చెల్లించలేక అవస్థలు పడుతున్నారు. పలువురి బంగారు నగలు బ్యాంకుల్లో వేలం పాటలకు ఖాళీ అయిపోతున్నాయి. గాలివాన కొడితే పేదలకు బియ్యం, డబ్బులివ్వడంతప్ప రైతులకు చేస్తున్న, చేసిన సహాయాలేవీలేవు.

పత్తి రైతుల ఆత్మహత్యల ఫలితంగా గుంటూరు, ఒంగోలు జిల్లాలలో వడ్డీలు రద్దుచేయాలనే నిర్ణయానికి రిజర్వు బ్యాంకు వచ్చినట్లు వార్తలు తెల్పుతున్నాయి. అసలు మొత్తాన్ని రద్దు చేయడం వీలుపడదని మాత్రం వారు చెప్పారట. ఈ రెండు జిల్లాలతోపాటుగా నెల్లూరునుకూడా కలిపి అసలుమాత్రం వసూలుచేసే రైతులు గట్టున పడతారు. బంగారు నగలనుకూడా బ్యాంకులు వేలంవేయకుండా నిషేధం విధించడం అవసరం. నెల్లూరు నాయకులు ఈ విషయమై కేంద్రంతో సంప్రదింపులు జరిపి, రైతులకు మేలుచేయాలి.

మొలగనూరు —టి. వెంకటకృష్ణారెడ్డి


అర్టీసి ఛేర్మన్ విలాసాలు

అర్టీసి ఛేర్మన్ శ్రీ అరేటి కోటయ్య తరచు నెల్లూరుకు, మద్రాసుకు వస్తూ అర్‌టిసి డబ్బును విలాసాలకు దుబారా చేస్తున్నాడని ఒక అర్టీసి ఉద్యోగి వ్రాసిన జనవాణి లేఖ (ఏప్రెల్ 22) అసత్యాలతో కూడుకుని వున్నది. కోటయ్య నెల్లూరుకు వస్తే హోటళ్ళలో దిగి డబ్బు దుబారా చేస్తారన్నారు. ఆయన నెల్లూరు వస్తే మా హోటల్, సుందర్‌లాడ్జిలో వుంటారు. వారి భోజనాది సౌకర్యాలు మేమే సమకూరుస్తాము. కోటయ్య వ్యక్తిగతంగా ఎంత నిజాయితీ పరుడో, దుర్వ్యసనాలకు ఎంత దూరంగా వుంటాడో అందరికీ తెలుసు. ఆయనపై అసత్య ప్రచారాలు చేయడం, లేనిపోని విమర్శలు గుప్పించడం అన్యాయం.

నెల్లూరు —ఎం. రాజారావు
ప్రధాన కార్యదర్శి,
నెల్లూరు క్రిష్టియన్ అసోసియేషన్

అసభ్య పోస్టర్లను అరికట్టలేరా?

మిగతా పట్టణాల సంగతేమోగానీ నెల్లూరు లోకలోమాత్రం బూతుచిత్రాలు, అసభ్యపోస్టర్ల జెవద నానాటికి జాస్తి అయిపోతున్నది. కొన్ని సినిమా హాళ్ళయితే వేరే చిత్రాలు ప్రదర్శించకుండా, వీటికోరి కేవలం బూతుచిత్రాలు మాత్రమే వేస్తు



న్నాయి. ఇక కస్తూరిదేవి విద్యాలయం, శంకరాగ్రహారం, వి. ఆర్. కాలేజి, ట్రంకురోడ్డులో గోడలనిండా ఇంగ్లీషు, మళయాళ చిత్రాల్లో అర్ధనగ్నంగా, నగ్నంగావున్న పోస్టర్లే; చూడడానికే అసహ్యకరంగా వున్నాయి. మహిళలు ఈ దారిన తలెత్తుకొని వెళ్ళడానికే సిగ్గుగా వుంది. యువతరాన్ని పెడదారి పట్టిస్తున్న ఈ అసభ్య పోస్టర్లను అరికట్టలేరా? కనీసం ఆ స్కూలు వాళ్ళయినా వీటిని నివారించుటకు ప్రయత్నం చేయకూడదా? లోగడ ఇటువంటి అసభ్యపోస్టర్లను అనేక యువజన, విద్యార్థి సంఘాలు తగలబెట్టడంకూడా జరిగింది. థియేటర్ల యజమానులు, చిత్ర పంపిణీదార్లుకూడా ఈవిషయంలో జోక్యంచేసుకోవాలి.

నెల్లూరు —పి. శ్రీనివాసులు

నీళ్ళు లేని నేలలకు ప్రకృతి ప్రసాదిత వరం

జీడిమామిడి పెంపకం

జీడిమామిడి రైతులకు లాభసాటి వ్యాపారమైన పంట. ఇది సముద్రానికి వంద కిలోమీటర్ల దూరంలోవుండే ప్రదేశంలో అయితే పెరుగుదలకు అనుకూలంగా వుంటుంది. గాలిలో తేమవుండడం జీడిమామిడికి చాలా అవసరం. సమశీతోష్ణ మండలానికి చెందినది. ఎల్లప్పుడూ సూర్యరశ్మిని ఉపయోగించుకుని, పచ్చని ఆకులతో వుంటుంది. సముద్రమట్టానికి మూడు వేల అడుగుల ఎత్తున కొండప్రాంతాలలో కూడా పెరుగుతుంది.

డాక్టర్ సిద్దారెడ్డి ఈశ్వరరెడ్డి
ఎం. ఎస్‌సి. (అగ్రి) ఎం. ఐ. ఐ. ఎ. టి.

నీరు నిలువని, చట్టులేని ఏరకమైన నేలలైనా జీడిమామిడి సాగుకు ఉపయోగపడతాయి. సముద్ర తీర ప్రాంతం ఇసుక నేలల్లో, పడమటి తీరంలో కొండప్రాంతాలలో, గులక నేలల్లో జీడిమామిడి సాగు చేయవచ్చు. సంవత్సరానికి 60 నుండి 100 సెం. మీ. వర్షం పడే చోటునుండి, 300 నుండి 375 సెం. మీ. వర్షపాతంగల ప్రదేశం వరకూ జీడిమామిడి పెంచవచ్చు.

ఏటువంటి నీటి పారుదల సౌకర్యం, భూగర్భ జలవసతి లేని ప్రాంతాలకు జీడిమామిడి ఒక వరప్రసాదం. ఇదిఅనావృష్టి ప్రాంతాలలో కూడా ఎల్లప్పుడూ పచ్చగా, దట్టంగా ఆకులతో విస్తరించుకొని, 30 నుండి 40 అడుగుల ఎత్తు వరకూ పెరుగుతుంది.

విత్తనం, మొక్కల ఎంపిక

జీడిమామిడి ఎక్కువగా పరపరాగ సంపర్కం కలిగిన పంట. కాబట్టి విత్తనం ఎంపికలో చెట్టుకుగాక విత్తనం నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి. తోటల్లో వుండే హెచ్చుదిగుబడినిచ్చే మంచి చెట్లను ఈ క్రిందివిధంగా గుర్తించవచ్చు.

మంచి లక్షణాలుగల చెట్టు ఎక్కువ కొమ్మలతో విస్తరిస్తుంది.

అధిక దిగుబడినిచ్చే చెట్లలో ఒక పూతే కొమ్మకుమూడునుండి ఆరుప్రక్కరెమ్మలు వుంటాయి. పూతలో స్త్రీపుష్పాలు ఎక్కువ శాతంలోవుంటాయి. ఒకొక్కగెలకు కనీసం నాలుగుకాయలుంటాయి. చెట్లకు కణుపుకు, కణుపుకు మధ్యదూరం తక్కువగా వుంటుంది. మంచికాపునిచ్చే చెట్లకు కొమ్మ మీద ఆరునుండి 15 వరకు ఆకులుంటాయి.

మంచి చెట్లనుండి వచ్చిన విత్తనాలు 70 నుండి 90 శాతం వరకు మొలకెత్తుతాయి. కానీ ఒక ఏడాదివరకు మాత్రమే విత్తనాలను వాడవచ్చు. మరీ పాతబడితే విత్తనాలు పనికిరావు. విత్తను మొలకెత్తడానికి 17 నుండి 20 రోజుల వరకు పడుతుంది. శీతాకాలంలో ఇంకా ఎక్కువ రోజులు పడతాయి.

విత్తనాన్ని రెండంగుళాల లోతుకు మించి పాతరాదు. కొద్దిగా వాలుగానాటాలి. అంటుకట్టిన మొక్కలు నూరుశాతం తల్లి చెట్టు లక్షణాలలో వుంటాయి. 45, 60 రోజులలో మొక్కలు నాటడానికి పనికొస్తాయి.

జీడిమామిడి మామూలుగా వర్షాధారపు పంట. అందువల్ల వర్షాలకు ముందుగానే తోటలలో నాటుకోవాలి. అయితే భారీ వర్షాల సూచనలుంటే మూడునాలుగు వానల తర్వాత నాటడం మంచిది.

నాటుకు ముందు భూమిని బాగా దున్ని కలుపు మొక్కలు తీసేయాలి. లేక పోతే అవి జీడి మామిడిని పెరగ నివ్వవు. 8 మీటర్ల చదరంలో 50 × 50 × 50 సెం. మీ పరిమాణంలో గుంటలు త్రవ్వాలి. ఈ మట్టికి 25 కిలోల పశువుల ఎరువును కలిపి పూడ్చాలి. ఒక హెక్టారులో 160 మొక్కలు వేయవచ్చు.

జీడిమామిడికి మిశ్రమపంటగా కంది, మినుము, పెసర, వేరుశెనగ, ఉలవ వేసుకుంటే జీడిమామిడికి అంతరకృషి, అధిక భూసారం లభిస్తాయి. ఏడాదికొకసారి చెట్ల మధ్యలో దున్నించాలి.

ఎరువులు

ఎర్రనేలల్లో జీడిమామిడికి మొదటి సంవత్సరం 50 గ్రా. నత్రజని. 50 గ్రా. భాస్వరం వెయ్యాలి. రెండో ఏడాది నత్రజని 200 గ్రా. భాస్వరం 75 గ్రా. పొటాష్ 75 గ్రా. వెయ్యాలి. అల్నే మూడోసంవత్సరం, నాలుగో సంవత్సరం నత్రజని, భాస్వరం, పొటాష్ వరుసగా 300, 400; 100, 150; 100, 150 వేసుకోవాలి. అయిదు సంవత్సరాలు, ఆపైన 500 గ్రా. నత్రజని, 200 గ్రా. భాస్వరం, 200 గ్రా. పొటాష్ వేసుకోవాలి.

నత్రజని ఎరువులు రెండుదఫాలుగా వెయ్యటం మంచిది.

సరైన సస్యరక్షణ లేక పోతే ఏటా 10,15 శాతం ఫలసాయం వృధా అవుతుంది.

జీడి మామిడి చెట్లు నాలుగో సంవత్సరం నుండి కాపుకువస్తాయి. 7 వ సంవత్సరం నుండి లాభసాటి దిగుబడి వస్తుంది. సగటు చెట్టుకు 5 కిలోల గింజల దిగుబడి వస్తుంది. అయితే అధిక దిగుబడి రకాలు ఎంచుకొని, సరిగా సస్యరక్షణ చేస్తే పది కిలోల దిగుబడి సులభంగా పొందవచ్చు.

జీడిమామిడి ఏటా మనకు షుమారు 200 కోట్ల రూపాయలు విదేశీ మారక ద్రవ్యం ఆర్జించిపెడుతున్నది. అందువల్ల ప్రభుత్వంవారు దేశవ్యాప్తంగా పరిశోధనా స్థానాలు నెలకొల్పి, జీడిమామిడిని శాస్త్రీయ పద్ధతులలో పెంచి, అధికదిగుబడి సాధించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

తక్కువ శ్రమతో అధిక లాభాలనిచ్చే పంటలలో జీడిమామిడి ప్రధానమైందిగా పేర్కొనవచ్చు. ★

చీకటి

సత్యవేటి శ్రీకాంత్

ఇది కథకాదు

సూరిగాడి ఉత్సాహంతా చీకటే! కాని తండ్రి పాలేరుగానే బ్రతుకీడ్చినవాడు. సూరిగాడు కష్టపడి చదివేటప్పుడు తల్లి కూడా పోయింది. తండ్రి పని చేసిన గొప్ప వారిల్లోనే సూరిగాడూ పెరిగాడు, లక్ష్యం కష్టంతో!

ఇప్పుడాగే దిక్కూ మొక్కూలేని మల్లిని చేసుకున్నాడు. మొగుడూ పెళ్ళాలిద్దరూ ఆ పల్లెలోని కూలినాలిచేసి బ్రతుకీడుస్తున్నారు.

తమలాగా తనకొడుకూ కూలోడుగా మిగిలిపోకూడదని వాళ్ళిద్దరి కోరిక. అందుకే వాణ్ణి పక్కనున్న బస్తీలోని హాస్టల్లో చేర్పించారు. ఆరోజు పదవతరగతి చివరి పరీక్ష. అదైపోతే దగ్గరుండి తీసికెళ్దామని ఆశతో బస్తీకెళ్ళి, మల్లి, సూరిగాడు హాస్టలు ఆవరణలో వున్న చెట్టునీడలో నిరీక్షిస్తున్నారు. పరీక్ష రాయడానికెళ్ళిన సూరిగాడి కొడుకు అరగంట గడవకముందే తిరిగొచ్చేశాడు నీరసంగా. వాడి ముఖంలోని నిరాశను గమనించి "ఏమైందిరా రంగా అప్పుడే వొచ్చేశావ్?" అని అడిగాడు సూరిగాడు.

"క్వశ్చన్ పేపర్ బైటికొచ్చిందట. పరీక్షని క్యాన్సిల్ చేసేశారు" అన్నాడు రంగడు.

"అంటే ఏందిరా?" అనడిగింది మల్లి.

వాళ్ళకర్థమయ్యేమాటల్లో వివరించాడు రంగడు.

"రేపట్నుంచీ హాస్టలుకి శెలవులు. ఇంకే పెదబాధా లేదు! ఈ పరీక్ష మళ్ళీ పెట్టడానికి వారాలైనా పట్టొచ్చు. నేనూ మీతోనే వస్తాను పదండి" అన్నాడు రంగడు తల్లిదండ్రుల్తో. సర్దేసుకుని ముగ్గురూ పల్లెకి వొచ్చారు.

ఆ పల్లెకి కరెంటొచ్చింది గాని తమ గుడిసెలో బుడ్డిదీపమే గతి! ఆ మరుసటి రోజు తండ్రితో తాను రచ్చబండ కాడున్న వీధిలైటు దగ్గర చదువుకుంటానన్నాడు. అలాగే నని అంగీకరించాడు సూరిగాడు. సరిగ్గా ఆరోజునుంచే రాత్రి ఎనిమిదిగంటల నుండి పదిగంటల దాకా కరెంటు కోత వచ్చి పడింది.

పాపం రంగడు పట్టుదలగా పదినుండి రాత్రి ఒంటి గంటవరకూ రచ్చ బండ దగ్గరేఉండి చదువుకోవడం మొదలెట్టాడు. కరెంటుకోతవల్ల నీళ్ళు పెట్టడం కోసం సూరి గాడు పదిగంటలయ్యాక పొలం పోవడం తప్పలేదు. కొడుకు చదువు కొంటూ ఉండే వాడికి తోడుగా మల్లి కూడా రచ్చ బండ కాడే పడుకోడం మొదలెట్టింది.

ఆరోజు రాత్రి ఒంటిగంట దాకా చదువుకుని అలిసిసొలిసి అమ్మ పక్కనే ఒరిగి

—కొరవ 11 వ పేజీలో

నెల్లూరు సంగతులు

కందుకూరి రుద్రకవి జయంతి

కృష్ణరాయలు అస్థాన కవులలో ఒకరైకూడా, ఆనాటికవులతో సమమైన ప్రచారం పొందలేకపోయిన కందుకూరి రుద్రకవి జయంతిని, శ్రీ స్వర్ణపాటి వీరన్నాచారి విశ్వబ్రాహ్మణ విద్యానిధి సంస్థ 24 తేది నెల్లూరు మహిళా గ్రంథాలయంలో జరిపింది. శ్రీ పి. వి. రమణారెడ్డి అధ్యక్షించారు.

నిరంకుశోపాఖ్యానం, సుగ్రీవవిజయం, జనార్దనాష్టకం వంటి గొప్పగ్రంథాలు రచించినా, రుద్రకవికి రావలసినంత గుర్తింపు రాలేదన్నారాయన. ప్రధానవక్త శ్రీ చిన్మయ బ్రహ్మకవి మాట్లాడుతూ నేడు జరుగుతున్న భువనవిజయాలలో రుద్రకవికి మారుగా పింగళి సూరనను చేర్చడం విడ్డూరంగావుందని; ఆయన కృష్ణదేవరాయల అస్థానంలో ఈశాన్యపీఠం అధివశించిన మహాకవి అన్నారు. కందుకూరి వీరేశలింగం తన కవులచరిత్రలో 'కంసాలి రుద్రకవి' అని పేర్కొనడం ఆయనను కించపరచడమే నన్నారు. చిన్మయ బ్రహ్మకవిని శ్రీ సొలాడు రాధాకృష్ణయ్య, ఇనుకొండ బాలకృష్ణమాచార్యులు కె. విశ్వజ్ఞానాచార్యులు కలిసి సన్మానించారు. సభను శ్రీ ఎస్.ఎస్. భాస్కరాచార్యులు స్వాగతించారు. శ్రీ పుత్తేటి సుబ్రహ్మణ్యం పరిచయాలు చేశారు, శ్రీ సొలాడు రాధాకృష్ణయ్య వందనాలు చెప్పారు.

సుదర్శనమ్మ మహిళాసభ

సుదర్శనమ్మ మహిళాసభ కొత్త కార్యవర్గం అధ్యక్షురాలుగా శ్రీమతి లిపికానంది మహాపాత్రో, ఉపాధ్యక్షులుగా శ్రీమతి రేకాల దమయంతమ్మ, సుంకు శకుంతలమ్మ, కార్యదర్శిగా శ్రీమతి పి. శ్యామలా రెడ్డి, సహాయ కార్యదర్శిగా శ్రీమతి కె. లత, కోశాధికారిగా శ్రీమతి డి. శకుంతల ఎన్నికైనారు.

—కొరవ 11 వ పేజీలో

ఇళ్ల పేరుతో కళ్లముందే జరుగుతున్న మోసం!

[illegible]

అందమైన ప్రకటనలతో అరచేత వైకుంఠం చూపి అడవులనే ఇళ్లస్థలాలుగామార్చి అమ్ముతున్నారు!

[illegible]

—కొరవ 10 వ పేజీలో

అప్పుడే ఎన్నికలకు సిద్ధమౌతున్న ఆత్మకూరు ఉదయగిరి ఎమ్మెల్యేలు

[illegible]

సుందరరామరెడ్డి సత్యాగ్రహం విరమింపు- రాజమోహనరెడ్డి, జానకిరాం సమావేశం?

[illegible]

—కొరవ 10 వ పేజీలో

సామాజిక బావుల స్కాం కలెక్టర్ కంట పడుతుందా?

అంకెలు, ఆధారాలతో ఏ సమస్య మీదైనా అధికారయుతంగా మాట్లాడగలిగిన వ్యక్తి కాంగ్రెస్. తెలుగుదేశం వారిలో మర్రిపాడు మండలం అధ్యక్షుడు శ్రీ ఎం.వి. నారాయణరెడ్డి ఒక్కడేననడం పొరపాటు కాదు. వెనుకబడిన తరగతి ప్రజల కుద్దేశించిన బావుల త్రవ్వకానికి సంబంధించి మంజూరు మొదలు బిల్లులు డ్రాచేసుకునే వరకు జరిగిన అక్రమాలను, అన్యాయాలను వివరిస్తూ, దీనిపై ఒక సమగ్రమైన దర్యాప్తు జరిపించవలసిందిగా కోరారు. పాపం, నారాయణరెడ్డి ప్రతి సమస్యమీద నిర్మొహమాటంగా మాట్లాడుతారుగాని అదంతా [illegible] అవుతున్నది; వినేవారు, చర్య దీసుకునేవారు కనబడడంలేదు. ప్రస్తుత కలెక్టరు డాక్టర్ ప్రశాంత మహాపాత్ర భిన్నమైనవ్యక్తి అంటారు. ఆయన [illegible] నారాయణరెడ్డి మాట వినబడుతుందేమో చూద్దాం!

బుచ్చిలో కాలయ్య హుషారు

బుచ్చిరెడ్డిపాళెం సర్పంచ్‌గా ఎన్నికైన శ్రీ మేనకూరు కాలయ్య[illegible]రెడ్డి అప్పుడే ప్రజల మధ్యకుపోవడం వారి కష్టసుఖాలు తెలిసికోవడం; వారి సమస్యలు ఎప్పటి కప్పుడు ఎక్కడికక్కడ పరిష్కరించడం ఆ గ్రామంలో ఒక క్రొత్త సంచలనాన్ని కల్గించింది. స్తబ్దుగా, చచ్చుగావున్న పంచాయతీ పున్నట్లుండి ఒక్కసారి చైతన్యాన్ని పుంజుకోవడం గ్రామస్తులను విశేషంగా ఆకర్షించడంలో ఆశ్చర్యంలేదు.

—కొరవ 10 వ పేజీలో

జిల్లా వార్తలు

నెల్లూరు రాజకీయాలు

విమర్శకుడు

మునిసిపల్ మంత్రి

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శ్రీ వి.వి. మోహనరెడ్డి 24 తేది ఉదయం వచ్చి, రాత్రి తిరిగి వెళ్ళిపోయారు. జిల్లా దేశం కమిటీకి సంబంధించి అన్నగారు ఇచ్చిన సీల్డు కవరును భద్రంగా తెచ్చి తెరచి చూపించడమే ఆయన వచ్చిన ఉద్దేశ్యం.

జిల్లా దేశం కమిటీ

కొండంత రాగం తీసి తుమ్మెదపదం పాడినట్లయింది. నెల్లూరు జిల్లా తెలుగుదేశం కమిటీ ఎంపిక. నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి విశ్వసమణ ముందునుంచి ఖాళీగా వుండిన జిల్లా అధ్యక్షపదవిని భర్తీ చేయనున్నారనే ప్రచారం జరగడంతో ఎవరికి వారు అది తమకే వస్తుందని ఉవ్విళ్ళూరుతుండినారు. మొన్న 26 తేది ఇన్‌ఛార్జిమంత్రి శ్రీ వి.వి. మోహనరెడ్డి అన్నగారి రాజముద్రిక పడిన సీల్డుకవరును అతిజాగ్రత్తగా విప్పి, చూపించగానే అందరూ హతాశులైపోయారు.

అధ్యక్షుడి నియామకం జరుగలు అరవ్యాక్ కమిటీవుంటుంది అందులో.

శ్రీ యల్లసిరి శ్రీనివాసులురెడ్డి కన్వీనరు; గంగసేని రమణయ్యనాయుడు, కంటర్ల విజయభాస్కర్, పెనల జయప్రకాశ్, సుధాకరరావు, బి.వి. కృష్ణారెడ్డి, అహ్మద్ బాషాలు సభ్యులు. జిల్లాలో పాపిరెడ్డి, ఎస్. సి. ధర్మయం, అటు అనం వర్గాలకు సంబంధించి ఒక్కరికికూడా కమిటీలో చోటు ఇవ్వలేదు. జిల్లాలో పార్టీ భారమంతా తన భుజాలపైకి ఎక్కించుకుని మోస్తున్న దేగాడు మొండిచెయ్యి చూపించినట్లుంది. నాయకుడు అనుకున్నవాడినల్లా దిష్టిబొమ్మలుగా చేయడం ఎన్టీఆర్‌కు పెద్ద వినోదక్రీడకదా!

రాష్ట్రంలో అధ్యక్ష పదవి నియామక భాగ్యానికి నోచుకోనిజిల్లా నెల్లూరుఒక్కటే. నెల్లూరులో అంత స్థాయికల్గిన నాయకులెవరూ లేరనుకున్నాడేమో ఎన్టీఆర్!

రైతుల మోసం

'దేవుడిచ్చిన భూమిని తవ్వి ప్రతిన్నా' అని సినిమా డైలాగులు పల్లించిన ముఖ్యమంత్రి రైతును వమ్మింగ మోసం చేశారు. భూమిశిస్తు రద్దు అని పత్రికలలో ఆడంబరంగా ప్రకటనలతో ప్రచారం చేసుకున్న ఈ ప్రభుత్వం ఒకదెబ్బ మూడురెట్లు శిస్తు పెంచి రైతు ముక్కుపిండివసూలుచేస్తున్నారు. డ్రైనేజీ అంటే ఏమిటో కూడా తెలియని ప్రాంతాలలో కూడా డ్రైనేజీ సెస్సువసూలుచేస్తున్నారు. మరమ్మతులులేక చెరువులు కాలువలు పూడిపోయి; వెంటులేక ఫిల్టర్ పాయింట్లు వృధాఅయ్యి సేద్యంకోసం రైతులు అలమటిస్తుంటే, సీటీసీపనాఅంటూ నెత్తిన రుద్ది గుంజుకుంటున్నారు. రైతును అన్ని విధాలా, అన్నివైపులా జలగలాగా పట్టుకుని రక్తం పీలుస్తున్నది రాష్ట్రప్రభుత్వం. ఇదిఅన్యాయం, ఇదిఅక్రమం, దారుణమైన మోసం, ఇది తడిగుడ్డతో గొంతుకోసే నయవంచకత్వం.

నోరుచచ్చిన దద్దమ్మలనే ధైర్యంతోనే ముఖ్యమంత్రిరైతులనుపట్టిపీడిస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాలతో, గిట్టుబాటుకాని ధరలతో, పెరిగిన కూలీరేట్లతో అసలే ఒడిదొడుకులలో మునుగుతున్న రైతాంగం నెత్తిపై లాఠీపంపు విసిరి తమాషా చూస్తున్న ఈ ప్రభుత్వం క్రూరత్వం నుంచి తమను తాము రక్షించుకునేందుకు రైతులు సంఘటితమై పోరాడితే తప్ప మోక్షం వుండదు.

కాంగ్రెస్ వంటి ప్రతిపక్షాలుకూడా ఈ దుర్మార్గాన్ని ప్రతిఘటించడానికి ఉద్యమాలు తీయడం అవసరం కాదా?

రామనారాయణ రెడ్డికి ఇంటర్వ్యూ నిరాకరణ?

రాపూరు ఎమ్మెల్యే శ్రీ అనం రామనారాయణరెడ్డికి ఇంటర్వ్యూ ఇవ్వడానికి ముఖ్యమంత్రి నిరాకరించారా? మునిసిపల్ రాజకీయాలలో తమకు జరిగిన అన్యాయం చెప్పడానికి, తనపై చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పుకోవడానికి ముఖ్యమంత్రిని కలవాలని రామనారాయణరెడ్డి ప్రయత్నిస్తే ఆయన నిరాకరించారట. రమేష్‌రెడ్డిమాత్రం హైదరాబాదు పోయిన రోజునే అన్నగార్ని ప్రత్యక్ష దర్శనం చేసుకుని, పాదసేవచేసి, ప్రసన్నం చేసుకుని, వరాలు పొంది వచ్చినట్లున్నారు.

అడుగడుగునా అవమానాలు భరిస్తూ కూడా అధ్యక్ష తంపుకొని తెలుగుదేశం పార్టీనే అంటిపెట్టుకోవలసిన ఖర్మేమి పట్టింది. అనం యువనేతలకి: ప్రతిష్ఠ, పౌరుషాన్ని పణంగా పెట్టి సంపాదించే పదవులకు విలువేముంటుంది?

డాక్టర్ ఎం. విద్యాసాగర్

మాస్ కమ్యూనికేషన్ ఇన్ రూరల్ ఏరియాస్ (mass communication in Rural Areas) అను అంశంపై పరిశోధన చేసి ఢిల్లీలోని జమియామిలియా యూనివర్సిటీనుండి డాక్టరేట్ పొందారు మన నెల్లూరు యువకుడు శ్రీ మాదవరం విద్యాసాగర్. జమియామిలియా యూనివర్సిటీ అంటే మన మాజీ రాష్ట్రపతి స్వర్గీయ జాకీర్ హుసేన్ స్థాపించిన విశ్వవిద్యాలయం.

ఆ యూనివర్సిటీ సోషల్‌సైన్సెస్ ఫేకల్టీ డీన్ అయిన ప్రొఫెసర్ ఎ. ఆర్. నయ్యర్ పర్యవేక్షణ క్రింద శ్రీ విద్యాసాగర్ తన పరిశోధన నిర్వహించారు.

శ్రీ విద్యాసాగర్, మన వి. ఆర్. కాలేజి లెక్చరర్ శ్రీ నారాయణరావుగారి కుమారుడు, తన వున్నతికి తన తండ్రే కారకుడని సగర్వంగా చెప్పుకునే పితృభక్తి పరాయణుడు; పాండిచ్చేరిలో భారత ప్రభుత్వ సెన్సస్ ఆపరేషన్ శాఖలో అసిస్టెంటు డైరెక్టరుగా పనిచేస్తున్నారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి ఒక కొత్త అంశంమీద పరిశోధనచేసి డాక్టరేట్ పొందిన శ్రీ విద్యాసాగర్‌కు మా శుభాభినందనలు.

బ్యాంకు అవిశ్వాసం

కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చేర్మన్ శ్రీ సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి పై అవి

—తరువ 7 వ పేజీలో

(6 వ పేజీ కొనసా)

